# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 11 నవంబర్ 2025




### ప్రజా సంఘాల ఆధ్వర్యంలో

## అందెశ్రీకి నివాళులు

**భీమదేవరపల్లి నవంబర్ పది (నినాదం):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద సోమవారం రోజు తెలంగాణ మట్టి మనిషి భూమి పుత్రుడు అందెశ్రీ మరణ వార్త తెలిసిన అనంతరం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. గొప్ప మానవత వాది తెలంగాణ ఉద్యమకారుడు తన పాటతో తెలంగాణ సమాజాన్ని జాగృతం చేసిన అందే శ్రీ 64 సంవత్సరాల వయసులోనే అకాల మరణం చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. వారి మాట పాటతో మనిషిలో మానవత్వాన్ని మేలుకొలిపిన పేదల పక్షపాతి సమ సమాజాన్ని కోరుకుంటున్న మనిషి తెలంగాణకు రాష్ట్ర గీతాన్ని అర్పించి ఇచ్చిన వాడు. మాయమైపోతున్నడమ్మా మనిషి అన్న వాడు అని తన పాటతో మానవత్వానికి జీవం పోసిన వాడు. అవినీతిలో కూరుకుపోయిన సమాజం పట్ల భ్రష్టుపట్టిన రాజకీయాల పట్ల రోజురోజుకు దిగజారి పోతున్న మానవ విలువల పట్ల ఎలుగెత్తవలసిన అందెశ్రీ గారు మద్యంత్రంగా చనిపోవడం తెలంగాణ సమాజానికి ఇబ్బందికి గురవుతుందని భావిస్తున్నాము ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జేఏసీ హుస్నాబాద్ నియోజకవర్గ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి జేఏసీ భీమదేరుపల్లి మండల్ చైర్మన్ ద్యగల సారయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్ల వెంకటస్వామి మాదిగ కొలుగురి రాజు మండల సురేందర్ మాడుగుల కొమురయ్య మంగ రామచంద్రం రేణిగుంట్ల బిక్షపతి మాడుగుల అశోక్ సల్పాల తిరుపతి అప్పని బిక్షపతి చిత్రాల స్వరూప శారద చిరంజీవి తాళ్ల పల్లి ఆశీర్వాదం ప్రతాప్ మాడుగుల రామ్ కుమార్ సుధాకర్ రవీందర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### పత్తి, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ

# సమర్థవంతంగా చేపట్టాలి

### రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 10(నినాదం)** ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తుందని, ఇందులో భాగంగా రైతులు సాగుచేసిన పంటను కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ పత్తి, వరి కొనుగోలు ప్రక్రియ రాష్ట్రంలో సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేపట్టాలని, సరిహద్దుల వద్ద అక్రమ రవాణాను అరికట్టాలని తెలిపారు.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, జిల్లా వ్యవసాయ, రవాణా, మార్కెటింగ్, పౌరసరఫరాలు, గ్రామీణ అభివృద్ధి శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కొరకు 40 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలు ఎత్తైన ప్రదేశాలలో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో గోనె సంచులు, ప్యాడి క్లీనర్లు, ట్యాబులు, టార్పాలిన్ కవర్లు సమకూర్చడం జరిగిందని, రైతుల కొరకు త్రాగునీరు, నీడ, మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పత్తి కొనుగలు ప్రక్రియ జిల్లాలో ప్రశాంతంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ అధికారి అశ్వక్ అహ్మద్, వ్యవసాయ శాఖ అధికారి వెంకటి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, రవాణా శాఖ అధికారి రామ్ చందర్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అనంతలక్ష్మి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## గంజాయి వ్యతిరేక కమిటీ సమావేశాన్ని జయప్రదం చెయ్యండి







### సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

కుత్బుల్లాపూర్, నవంబర్ 10 (నినాదం): నవంబర్ 11 మంగళవారం సిపిఐ కార్యాలయంలో నిర్వహించబోతున్న అఖిల పక్షాల, బస్తి కమిటీ ల సమావేశాన్ని జయప్రదం చెయ్యాల్సిందిగా జగతగిరిగుట్ట లో గుట్ట ఇన్స్పెక్టర్ వెంకటేష్ కు,కార్పొరేటర్ జగన్, కాంగ్రెస్ నాయకులు సాయి పంతులకు,జగతగిరిగుట్ట బస్తి పెద్దలకు,మైసమ్మ నగర్ ఏ,బి బ్లాక్ శ్రీనివాస్ నగర్,లెనిన్ నగర్ మక్దుమ్ నగర్ బస్తి పెద్దలకు ఆహ్వాన పత్రిక కరపత్రాన్ని ఇచ్చి సమావేశనికి హాజరు కావాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా అందరు మాట్లాడుతూ మంచి కార్యక్రమామని ఇలాంటి సమావేశాలను నిర్వహించడం శుభపరిణామని అందరం హాజరై సమావేశాన్ని జయప్రదం చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్,ఏఐటీయూసీ అధ్యక్షులు హరినాథ్, ప్రజానాట్యమండలి బాబు,పార్టీ నాయకులు వెంకటేష్,జంబూ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాన్ని నిలిపివేసిన అధికారులు

**భీమదేవరపల్లి నవంబర్ 10 (నినాదం):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామానికి చెందిన ఓ బాలిక (16)కు ఈ నెల 13న పెళ్లి చేసేందుకు తల్లిదండ్రులు యత్నించారు. విషయం తెలుసుకున్న చైల్డ్ లైన్, ఐసిడిఎస్ అధికారులు బాలిక ఇంటికి వెళ్లి వివాహాన్ని నిలిపివేశారు. అనంతరం బాలిక తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. అమ్మాయికి 18 సంవత్సరాలు నిండాకే వివాహం చేయాలని సూచించారు. బాల్య వివాహం చేయడం వల్ల జరిగే అనర్థాలను తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం బాలికను బాల సదనంకు తరలించారు. ఇందులో సిడిపిఓ స్వరూప, డిప్యూటీ తహసిల్దార్ సూర్య, ఐసిపిఎస్ అధికారిని సునీత, చైల్డ్ సూపర్వైజర్ ప్రభ, పంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణచందర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల, ఏఎస్టియు ఎం.డి సమూయుద్దిన్, హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వర్ పాల్గొన్నారు.



### అత్తింటి వేధింపులకు

## నవ వధువు బలి

**పెళ్లైన ఆరునెలలకె తనవు చాలించిన అంజలీ**

**భర్త, అత్తమామల వేధింపులే అంటు పోలీసులకు ఫిర్యాదు**

**కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు**



**ఇల్లెందు నవంబర్ 10(నినాదం):** అదనపు కట్నం కోసం అత్తింటి వేధింపులు తాళలేక నవ వధువు కమటం అంజలి(19) పురుగుల మందు తాగి తను చాలించిన సంఘటన ఇల్లందు మండలం లచ్చగూడెం గ్రామంలో చోటుచేసుకుంది.. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి, లచ్చగూడెం గ్రామానికి చెందిన కమటం వెంకటేశ్వర్లు కుమార్తె అంజలికి అదే గ్రామానికి చెందిన చిట్టూరి సాయికుమార్ తో ఆరు నెలల క్రితం వివాహం జరిగింది. హైదరాబాదులో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్న సాయికుమార్ కి వివాహనంతరం వేతనం పెరగటంతో కట్నంపై ఆశ పెరిగి తరచూ భార్యతో తగుపడుతూ మృతురాలు అంజలిని పుట్టింటికి పంపించేవాడని తెలిపారు. ఈ క్రమంలో కొన్ని రోజుల క్రితం సాయికుమార్ మృతురాలు అంజలిని వారి తల్లి గారి ఇంటికి పంపించి తీసుకు వెళ్లకుండా తగుపడుతుండేవాడని వాపోయారు. ఈ క్రమంలో మనస్థాపానికి గురైన అంజలి అదివారం తెల్లవారుజామున పురుగుల మందు తాగిందని దీన్ని గమనించిన తాము చికిత్స నిమిత్తం ఇల్లందు ప్రభుత్వ వైశాల్యం తరలించగా అక్కడ పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు మెరుగైన వైద్యం కోసం ఖమ్మానికి తరలించగా ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందిందని తెలిపారు. ఇదిలా ఉండగా తన కుమార్తె ఆత్మహత్యకు భర్త ,అత్త, మామ లే కారణం అంటూ మృతురాలి తండ్రి వెంకటేశ్వర్లు ఇల్లెందు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

**లచ్చగూడెం లోమిన్నంటిన రోదనలు.....**

అంగరంగ వైభవంగా ఆరు నెలల క్రితం అంజలి వివాహం జరగక గ్రామస్తులంత వివాహ వేడుకలు హాజరై కలకాలం నూరేళ్లు వర్ధిల్లాలి దీవించిన ఆరు నెలలకి అంజలి అంజలి అత్తారింటి వేధింపులకు బలి కావడంతో గ్రామస్తులంతా కన్నీరు మున్నీరయ్యారు. మృతురాలు అంజలి మూడు నెలల గర్భవతి కావడంతో ఇది తెలిసిన వారంతా గుండెలు అవిశేలా రోదించారు. ఇటు తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు స్నేహితులు బంధువులు గ్రామస్తుల రోదనల మిన్నంటాయి. అంజలి మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలంటూ కుటుంబ సభ్యులు గ్రామస్తులు పోలీసులను వేడుకున్నారు.

## ఆటోమేటిక్ బెల్ వితరణ



**మధిర, నవంబర్ 10 (నినాదం):** మధిర జిల్లా పరిషత్ హరిజనవాడ హై స్కూల్ కు రిటైర్డ్ హిందీ టీచర్ సన్నిదానం లక్ష్మీనరసమ్మ ఆటోమేటిక్ బెల్ ను డొనేట్ చేసినారు. ఈ బెల్ యొక్క ప్రత్యేకత ఏమిటంటే, ఇది పూర్తిగా మానవరహితంగా తనంతట తానే సమయానుసారంగా గంటలు కొట్టును. దీనిని హైదరాబాదుకు చెందిన ప్రముఖ ఇంజనీర్ కోటేశ్వరరావు డిజైన్ చేసినారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ నందూరి విజయ శ్రీ దాతలైనటువంటి లక్ష్మీనరసమ్మకు కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైలులో వ్యక్తి హత్య



నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 10 (నినాదం) : రైలులో ఓ వ్యక్తి హత్యకు గురయ్యాడు. ఈ సంఘటన సోమవారం సాయంత్రం జరిగింది. మహారాష్ట్రలోని కరికెల్లి - ధర్మాబాద్ మధ్య అకోలా-కాచిగూడ ఇంటర్ సిటి రైలు లో ఈ ఘటన జరిగింది. నాందేడ్ జిల్లా ఉమ్రి గ్రామానికి చెందిన అతిశ్ (40) సంవత్సరాల వయస్సు గల వ్యక్తి ని అతనితో పాటు ప్రయాణిస్తున్న షేక్ జమీర్ అనే వ్యక్తి కత్తితో పొడిచాడు. అతిష్ వాటర్ బాటిళ్లు రైలులో అమ్ముతున్న సమయంలో జమీర్ గొడవపడి బాటిల్ (సీసా)ను పగులగొట్టి నడుము కింది భాగంలో, తోడపై పొడవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అదే రైలులో అతడిని నిజామాబాద్ కు తరలించారు. రైల్వేస్టేషన్ కు డాక్టర్ ను పిలిపించి అతిష్ ను పరీక్షించగా అప్పటికే మరణించినట్లు గుర్తించారు. స్టేషన్ మాస్టర్ ఇచ్చిన సమాచారం మేరకు రైల్వే ఎస్ఐ సాయిరెడ్డి జీరో ఎఫ్ఐఆర్ చేసినట్లు తెలిపారు. హత్య జరిగిన సంఘటన స్థలం మహారాష్ట్రలో ఉండడంతో డెడ్ బాడిని నాందేడ్ కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

# మేడిపల్లిలో సిటీ ట్రైనింగ్ సెంటర్ (సిటిసి)

**శంకుస్థాపన చేసిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.శివధర్ రెడ్డి**

**యంగ్ ఇండియా పోలీస్ స్కూల్లో సిబ్బంది పిల్లలతో పాటు ఇతరులకు కూడా 50 శాతం సీట్లు**







**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, నవంబర్ 10(నినాదం):** రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధి మేడిపల్లిలో నిర్మించనున్న సిటీ ట్రైనింగ్ సెంటర్ (సిటిసి) కు సోమవారం డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.శివధర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. అదే విధంగా కమిషనరేట్ పరిధిలోని సరూర్ నగర్ లో భరోసా, కమాండ్ కంట్రోల్ సెంటర్ నూతన భవనాలకు ప్రారంభోత్సవం చేశారు. రాచకొండ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు, కమిషనరేట్ పోలీస్ పరిధిలోని డిసిపిలు ఇతర పోలీసు అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా మేడిపల్లిలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) నిధులతో సిటీ ట్రైనింగ్ సెంటర్ ను నిర్మించడానికి ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దీంతోపాటు, రాష్ట్ర ముఖ్యమంత్రి పోలీసు సిబ్బంది పిల్లల కోసం మంజూరు చేసిన యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ నిర్మాణానికి సిఎస్ఆర్ పథకం ద్వారా సహాయం చేస్తామని హామీ ఇవ్వడం ప్రశంసనీయమన్నారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్లో పోలీస్ సిబ్బంది పిల్లలతో పాటు ఇతరులకు కూడా 50 శాతం సీట్లను కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించినట్లు డిజిపి తెలిపారు. సిటీ ట్రైనింగ్ సెంటర్ నిర్మాణంతో పోలీస్ సిబ్బంది కోసం వివిధ రకాల శిక్షణ కార్యక్రమాలను నిర్వహించే అవకాశం ఉందని అన్నారు. నేరస్తులు సాంకేతికతో కూడిన వివిధ రకాల నేరాలకు పాల్పడుతున్నందున పోలీసు సిబ్బందికి తదనుగుణంగా శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. దీనికోసం, జిల్లాలోనూ శిక్షణ కేంద్రాలను నిర్మిస్తున్నామన్నారు. సైబర్ క్రైమ్ నేరాలను అరికట్టేందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోను బలోపేతం చేసి ,వారికి అవసరమైన సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తీవ్రమైన విషయంగా పరిగణించాలన్నారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ వంటి బాధ్యతాయుతమైన డ్రైవింగ్ వాహనదారులు చేయాలని దానికి అవసరమైన కనీస పద్ధతులను పాటించాలని హితువు చెప్పారు. అర్రైవ్, అలైవ్ పేరుతో వచ్చే డిసెంబర్ లో వాహనదారులకు, డ్రైవర్లకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నామని, దాని కోసం అన్ని వర్గాలవారు ముందుకు రావాలని డిజిపి కోరారు. ఈ రకమైన రోడ్డు ప్రమాదాలను నియంత్రించడం పోలీసు బాధ్యత అని అనుకోకుండా, ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే వాటి గురించి చింతించడం తగదని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో రోడ్డు ప్రమాదంలో జరగకుండా బేసిక్ పద్ధతులు పాటించాల్సి ఉందని, ఈ దిశగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించడంలో స్వచ్ఛంద సంస్థలు, అన్ని వర్గాల వారు తమ వంతు పాత్రను పోషించాల్సిన ఆవశ్యకత ఉందని డిజిపి వివరించారు. రాచకొండ కమిషనరేట్ నూతన భవనం కోసం దాదాపు 50 ఎకరాలకు పైగా భూమిని ప్రభుత్వం కేటాయించేందుకు మాజీ శాసనసభ్యులు ఎం .సుధీర్ రెడ్డి కృషి చేసినందుకు ఆయనకు డిజిపి కృతజ్ఞతలు తెలియజేశారు. రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ... మేడిపల్లి లో సిటీ ట్రైనింగ్ సెంటర్ నిర్మాణానికి దివీస్ లేబరేటరీస్ లిమిటెడ్ ఎండి. డాక్టర్ డివి మురళి కృష్ణ ప్రసాద్ ముందుకు రావడం పట్ల ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. మంచి వాతావరణం లో పోలీస్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలను అందించేందుకు సిటిసి ఉపయోగపడుతుందని అన్నారు. దివీస్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ డి.మధుబాబు, సంస్థ జీయం శ్రీ సుబ్బారావు లు మాట్లాడుతూ పోలీస్ శాఖకు అవసరమైన సహాయం చేసేందుకు సిఎస్ఆర్ పథకంతో సంబంధం లేకుండా చేయూత అందిస్తామని వెల్లడించారు. రాచకొండ సైబర్ సెక్యూరిటీ కౌన్సిల్ ప్రతినిధి గగన్ దీప్ రాచకొండ కమిషనర్ పరిధిలోని డిసిపిలు, అడిషనల్ డిసిపిలు తదితర అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**మహిళల భద్రత కోసమే భరోసా కేంద్రాలు**

మహిళల భద్రత కోసం భరోసా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర డిజిపి బి.శివధర్ రెడ్డి తెలిపారు. రాచకొండ పరిధిలోని సరూర్ నగర్ ప్రాంతంలో నిర్మించిన భరోసా కేంద్రాన్ని సోమవారం నాడు డిజిపి ప్రారంభించారు. మహిళా బాధితులకు పూర్తి రక్షణ కల్పించడంతోపాటు , చట్టం ప్రకారం అన్ని రకాల కౌన్సిలింగ్ నిర్వహించేందుకు ఈ కేంద్రాలు ఉపయోగపడతాయని సమస్యలు ఎదుర్కొంటున్న మహిళలు భరోసా కేంద్రాలను సంప్రదించవచ్చు అన్నారు. రాచకొండ పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు , తెలంగాణ పోలీస్ హౌసింగ్ ఇన్ఫ్రాటిక్ అండ్ కన్సల్టెన్సీ సర్వీసెస్ కార్ప్ లిమిటెడ్ ఎం.డి ఎం రమేష్ , రాచకొండ ఉమెన్స్ సేఫ్టీ వింగ్ డిసిపి టి .ఉషారాణి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం 11 నవంబర్ 2025



# వైభవంగా శ్రీ సత్య సాయి బాబా విగ్రహ ప్రతిష్టాపన

### అధిక సంఖ్యలో హాజరైన భక్తులు..

### నిరుపేదలకు నిత్యవసర సరుకుల పంపిణీ

**జమ్మికుంట, నవంబర్ 10 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శతజయంతి మహోత్సవాలను పురస్కరించుకొని స్థానిక సత్యసాయి మందిరంలో ఈనెల 8వ తేదీ నుండి పదవ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని సత్యసాయి సేవా సమితి జమ్మికుంట కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మూడు రోజులపాటు స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు హెూమాలు శోభయాత్ర నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక కార్యక్రమాలను కూడా సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం ముగ్గురు నిరుపేదలకు నిత్యవసర సరుకులతో పాటు వికలాంగుడికి ట్రై సైకిల్ అందించడం జరిగిందని సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జమ్మికుంట మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనగంటి మల్లయ్య మాట్లాడుతూ, మానవసేవే మాధవసేవ అని నమ్మిన మానవతావాది శ్రీ సత్య సాయి బాబా అని తెలిపారు. తల్లిదండ్రులను పూజిస్తే దేవుడిని పూజించినట్లే అని తల్లిదండ్రులకు మించిన దైవం లేదని బాబా మాటలను ప్రతి ఒక్కరు ఆచరించాలని మల్లయ్య తెలిపారు. శ్రీ సత్య సాయి బాబా ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని భవిష్యత్తులో వారికి అండగా ఉంటానని స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సత్యసాయిసేవా సంస్థల రాష్ట్ర కోఆర్డినేటర్ మహేష్ కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ లక్ష్మణరావు సత్యసాయి సేవా సంస్థల జగిత్యాల జిల్లా అధ్యక్షులు వేలే ఈశ్వర్ పొన్నగంటి మల్లయ్య , పట్టణ సిఐ జమ్మికుంట సత్య సాయి సేవ సమితి సేవాదళ్ సభ్యులు సాయి భక్తులు అధిక పాల్గొన్నారు.



# విద్యార్థుల ఆరోగ్యంతో ప్రభుత్వం చెలగాటం

### పర్యవేక్షణ లోపంతోనే విద్యార్థులకు అస్వస్థత

### జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు

జమ్మికుంట, నవంబర్ 10 (నినాదం): జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలికల ప్రైమరీ పాఠశాలలో సోమవారం ఫుడ్ పాయిజన్ తో 17 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు.ఈ విషయం తెలిసిన జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు జమ్మికుంట సివిల్ హాస్పిటల్‌కి వెళ్ళి విద్యార్థుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో వరుసగా ఇలాంటి సంఘటనలు జరుగుతున్నా ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తు ఉండడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు..విద్యార్థుల ప్రాణాలతో చెల గాటం ఆడుతున్న ఈ ప్రభుత్వం తీరు అధికారులపై తీవ్రంగా మండి పడ్డారు.ఈ ఘటనకు కారమైన వారిపై తక్షణమే చర్యలు తీసుకొవాలని వారు డిమాండ్ చేశారు..వీరితో పాటు జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్,మాజీ కౌన్సిలర్లు దయ్యాల శ్రీనివాస,కల్వల దీప్తి-కిషన్ రెడ్డి,గాజుల భాస్కర్,పాతకాల రమేశ్,బీ ఆర్ ఎస్ నాయకులు భోగం వెంకటేష్,మంద రాజేశ్,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# భక్తుల ఇబ్బందులను ఎందుకు పట్టించుకోవడం లేదు?

### పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్

వేములవాడ, నవంబర్ 10(నినాదం): రాజన్న ఆలయంలో భక్తులకు అందించాల్సిన మొక్కులు, సేవలు, దర్శనాల విషయంలో దేవస్థానం అధికారులు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని పట్టణ బీజేపీ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ విమర్శించారు. సోమవారం స్థానిక పద్మశాలీ సంఘంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ భక్తులు ముందుగానే మొక్కులు పెట్టుకుని వస్తున్నా, టికెట్లు సరిపోవడం లేదని, జాగాలు అందుబాటులో లేవని చెప్పి భక్తులను ఇబ్బందులకు గురి చేస్తు న్నారని ఆరోపించారు. ఇది రాజన్న భక్తుల మనోభావాలను లెక్క చేయకపోవడమని మండిపడ్డారు. ఇటీవల పత్రికల్లో, న్యూస్ ఛానెళ్లలో వచ్చిన కథనాలపై ఆలయ ఈఓ స్పందించకపోవడం బాధాకరమని అన్నా రు. దేవాలయ ప్రతిష్టను కాపాడాల్సిన అధికారులు ఎందుకు నిశ్శబ్దంగా ఉ న్నారని భక్తుల్లో అయోమయం పెరుగుతుందన్నారు. ముఖ్యంగా కార్తీకమాసం సందర్భంగా కల్యాణ మొక్కులు, కోడె మొక్కులు, లింగార్చన మొక్కులు పెట్టుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో వస్తారని గుర్తుచేశారు. వారికి సరిపడా వసతులు, టికెట్ల వ్యవస్థ, క్రమబద్ధమైన దర్శనాల ఏర్పాట్లు దేవస్థానం తప్పనిసరిగా చేపట్టాలని డిమాండ్ చేశారు. అభివృద్ధికి మేము అడ్డంకి కాదు కానీ అభివృద్ధి పేరుతో భక్తులకు ఇబ్బందులు కలిగించ కూడదన్నారు. దేవస్థానం తీసుకున్న నిర్ణయాలపై అధికారులు బహిరంగం గా వివరణ ఇవ్వాలని శ్రీధర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రేగుల రాజ్ కుమార్, వివేక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్ల దోపిడీని అరికట్టాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి



**జమ్మికుంట, నవంబర్ 10 (నినాదం):** జమ్మికుంట మండల పరిధిలోని రైస్ మిల్లర్లు అన్నదాతలను నిలువునా దోపిడీ చేస్తున్నారని వారి దోపిడీని వెంటనే అరికట్టాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం రోజున సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను సందర్శించి కొనుగోళ్ల తీరును పరిశీలించారు. ఒక్కో సంచికి అదనంగా రెండు నుండి మూడు కిలోలు కాటా వేస్తూ, క్వింటాల్కు ఐదు నుండి 8 కిలోలను అదనంగా రైస్ మిల్లర్లు సొమ్ము చేసుకుంటున్నారని, ఇదేమని రైతులు ప్రశ్నిస్తే మీ దిక్కున చోట చెప్పుకొండని, మీ ధాన్యం మాకొద్దని ఎగతాళి చేస్తున్నారని రైతులు వాపోతున్నారన్నారు. సెంటర్ నిర్వాహకులను సైతం ఇబ్బందులు పెడుతున్న రైస్ మిల్లర్లపై జిల్లా విజిలెన్స్ శాఖ వెంటనే తనిఖీలు నిర్వహించి అవినీతికి పాల్పడుతున్న రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సెంటర్ కు సంబంధం లేకుండా నేరుగా తక్కువ ధరకు రైతుల నుండి కొనుగోలు చేస్తున్న రైస్ మిల్లర్లపై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గన్నీ సంచులు తిరిగి ఇవ్వకుండా కోట్లలో సొమ్ము చేసుకుంటున్న రైస్ మిల్లర్లపై జిల్లా కలెక్టర్ స్పందించి రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఐకెపి కొనుగోలు సెంటర్లలో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తార్పాలిన్లు, మంచినీరు, దారం, గన్ని సంచులు, రవాణా సౌకర్యాలు కల్పించాలన్నారు. తేమశాతంతో నిమిత్తం లేకుండా వరిధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలన్నారు. గత రబీ సీజన్ సన్నధాన్యం బోనస్ నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. ఆరు నెలలు గడిచిన బోనస్ గురించి ఊసే లేదన్నారు.ఈ సీజన్ లో సన్న వడ్లు అమ్ముకుంటున్న రైతులకు బోనస్ రూపాయలు క్వింటాల్కు 500 నేరుగా రైతుల అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే భారీ వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇలాంటి సమయంలో రైతులకు అందించాల్సిన ఏ సహకారాన్నీ ఆపకూడదనీ ఆలస్యం చేయకూడదన్నారు. అన్నదాతలను నిలువునా దోపిడీ చేస్తున్న రైస్ మిల్లర్లపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రైస్ మిల్లర్ల దోపిడీపై జిల్లా కలెక్టర్, మరియు అదనపు కలెక్టర్లకు ఫిర్యాదులు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శీలం అశోక్, మండల కమిటీ సభ్యులు వడ్లూరి కిషోర్, జక్కుల రమేష్ యాదవ్, దండిగారి సతీష్, సంపత్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

### పరిగి ఆర్టీసీ డిపో ఉద్యోగి

# ప్రమాదవశాత్తు మృతి



వికారాబాద్, నవంబర్ 10(నినాదం): జిల్లా పరిధిలోని పరిగి పట్టణం ఆర్టీసీ డిపోలో విషాదం చోటుచేసుకుంది. డిపోలో విధులు నిర్వహిస్తున్న కుద్దుస్ (56) ప్రమాదవశాత్తు మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. ప్రత్యేక్ష సాక్షుల కథనం ప్రకారం డిపో నుండి బయటకు వస్తున్న బస్సు బ్రేకులు పనిచేయక పోవడంతో ముందున్న కుద్దుస్ ను ఢీ కొట్టింది. దీంతో ఆయన అక్కడికి అక్కడే మృతి చెందారు. కుద్దుస్ మెకానికల్ శాఖలో సూపరిండెంట్ గా పనిచేస్తున్నారు. మరో మూడు సంవత్సరాల సర్వీస్ ఉందనగా ఈ దుర్ఘటన చోటుచేసుకోవడం విచారణకర విషయమని సహఉద్యోగులు న్నారు. ఇదిలా ఉ ండగా బస్సు డిపోలోనే బ్రేకులు పనిచేయక ఉ ద్యోగిని పొట్టన పెట్టుకున్న తీరు సంబంధిత అధికారుల నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుంది. బస్సు ప్రజలు తిరిగే రోడ్డుపైకి వస్తే పరిస్థితి దారుణంగా ఉండేది. ఈ లాంటి నిర్లక్ష్యంతోనే ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని స్పష్టమవుతోంది. బస్సుకు అన్ని పరీక్షలు నిర్వహించిన అనంతరం రోడ్డుపై తీసుకురావాల్సిన తరుణంలో నిర్లక్ష్యం వహించిన భాధ్యులు శాఖ పరమైన సేవలంధిచిన ఉద్యోగి ప్రాణాలు బలి తీసుకున్నారు. అందుకు భాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



# 17న ఎమ్మార్పీఎస్ చలో ఢిల్లీ

**వికారాబాద్, నవంబర్ 10(నినాదం):** సుప్రీం కోర్టు న్యాయమూర్తి గావాయ్ పైన జరిగిన దాడికి నిరసనగా దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ నెల 17 న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ లో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ పరిగి ఇంచార్జీ గుట్టకింది రవికుమార్ మాదిగ అన్నారు. సోమవారం పరిగి లో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయమూర్తి పై దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకునే వరకు నిరసనలు కొనసాగుతాయని అన్నారు. చలో ఢిల్లీ కార్యక్రమంలో వేలాదిగా కార్యకర్తలు తరలి రావాలని ఆయన పులుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి ఎస్ నియోజకవర్గం ఇంచార్జి సురేష్ మాదిగ, సీనియర్ నాయకులు రత్నం మాదిగ, మొగులయ్య మాదిగ, రాములు మాదిగ, సత్యయ్య మాదిగ, జంగయ్య మాదిగ, బాబుమాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో అక్రమ కట్టడాలపై ఫిర్యాదులు






అల్వాల్, నవంబర్ 10 (నినాదం): ప్రజావాణిలో అనుమతిలేని నిర్మాణమునకు సంబంధించి తగు చర్యలు తీసుకోవాలని అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం సమర్పించిన పక్క ఇంటి యజమాని భోజి రెడ్డి . సాయి నగర్ కాలనీ లో నిర్మిస్తున్న ఇంటి నీ ఏమాత్రం పక్కవారిని పట్టించుకోకుండా నిర్మాణం జరుగుతున్నందున వర్షపు నీరు తన ఇంటి లోపల కి వచ్చే ప్రమాదం ఉన్నందున చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది అని భోజి రెడ్డి, కాలిని వాసులు తెలిపారు.

# సకాలంలో స్పందించిన ప్రభుత్వ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి

### విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు.. అభినందించిన పట్టణ ప్రజలు



**జమ్మికుంట, నవంబర్ 10 (నినాదం):** మధ్యాహ్నం భోజనం వికటించి అస్వస్థతకు గురైన విద్యార్థులను జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా సకాలంలో స్పందించి వారికి మెరుగైన వైద్య సేవలు అందించిన డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి. పిల్లలను ఉపాధ్యాయులు ఆసుపత్రికి తీసుకురాగానే హుటాహుటిన వారికి వైద్య సేవలు అందించి వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా వైద్యం అందించిన డాక్టర్ శ్రీకాంత్ రెడ్డిని పట్టణ ప్రజలు అభినందించారు. సకాలంలో స్పందించి విద్యార్థులకు ఎలాంటి ఆరోగ్య సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవడంలో డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి చేసిన కృషి అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా వారు పూర్తిగా నయం అయ్యేవరకు వారిని పర్యవేక్షించి వారు క్షేమంగా ఉన్నారని తెలుసుకున్న తర్వాత వారిని డిశ్చార్జి చేసినట్లు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఫుడ్ పాయిజన్ వల్లే ఇలా జరిగిందని పెద్ద ప్రమాదం ఏమీ లేదని సమయానికి ఆసుపత్రికి రావడం వల్ల పెను ప్రమాదం తప్పిందని డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# లారీ డ్రైవర్ నిర్లక్ష్యం... నిండు ప్రాణం బలి

**కోదాడ/అనంతగిరి(నినాదం):** లారీ డ్రైవర్ నిర్లక్ష్యం, అజాగ్రత్త,కారణంగా ఓ నిండు ప్రాణం బలైంది. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం తమ్మర బండపాలెం గ్రామ శివారులో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం నవభారత్ గ్రామానికి చెందిన గండు శ్రీనివాసరావు (57) సంవత్సరాలు తాపీ మేస్త్రి జీవనం కొనసాగిస్తుండేవాడు. తన సొంత పని నిమిత్తం కోదాడ వచ్చి తిరిగి వెళు తుండగా తమ్మరబండపాలెం గ్రామ శివారులో గల శ్రీ బాలాజీ ఫ్రీ కాస్ట్ వాలు వద్ద వచ్చేసరికి అదే సమయంలో లారీ డ్రైవర్ తన లారీని పాత కోదాడ ఖమ్మం హైవే పైనుండి ఎడమవైపు గల ఐకెపి ధాన్యం కొనుగోలు సెంటర్ కు వెళ్ళు నిమిత్తం తన లారీని నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా ఒకేసారిగా ఎటువంటి సిగ్నల్స్ లేకుండా ఎడమవైపుకు తిప్పాడు. వెనకాలే వస్తున్నటువంటి శ్రీనివాసరావు తన మోటార్ సైకిల్ అదుపుతప్పి లారీ ముందు, వెనుక టైరు మధ్యలో చాయిస్ కిందికి వెళ్లి తీవ్రంగా గాయపడ్డాడు. రక్తస్రావంతో కోదాడ ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు వెళ్లేసరికి మృతి చెందాడు. మృతుడు అల్లుడు అయినా దాసరి కిరణ్ కుమార్ ఫిర్యాదు మేరకు అనంతగిరి ఎస్సై ఎం. నవీన్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలిపారు.

### వైభవంగా శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి

# విగ్రహ ప్రతిష్టాపన






**జమ్మికుంట, నవంబర్ 10 (నినాదం):** వైభవంగా శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.జమ్మికుంట పట్టణంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ఆవరణలో శ్రీ గోవిందాంబ సమేత శ్రీ మద్విరాట్ శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మంత్రశిలా విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ సోమవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ జగత్ మహా మునీశ్వర స్వామి ఆలయ పీఠాధిపతులు శ్రీ బసవత్తుల రాజమౌళీశ్వర స్వామి వారి పర్యవేక్షణలో సత్య చారి అర్చక బృందం వేదమంత్రచరణ మధ్య ప్రభాతభేరి, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి చూర్ణిక పారాయణం, ఆలయ సంస్కారం, వాస్తు పర్యగిన కరణం, గర్త పూజ, పాదరణ రత్న, ధ్వజస్తంభ ప్రతిష్టాపన,గోవిందాంబ సమేత శ్రీ మద్విరాట్ శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్టాపన, పూర్ణాహుతి, బలిహరణం , స్వామివారి శాంతి కళ్యాణం నిర్వహించారు. మహా అన్నదాన వితరణ కార్యక్రమాన్ని విజయగిరి సరోజన ఈశ్వరయ్య చారి ఆధ్వర్యంలో మహా నదానాన్ని నిర్వహించారు ఈ పూజలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆకారపు రమేష్, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుల తో పాటు విశ్వబ్రాహ్మణు సంఘం నాయకులు, విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.

### ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న దేశిని కోటి..

శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశాన్ని కోటి. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలజ్ఞానం తెలిసిన బ్రహ్మ శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రతిష్టాపనలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆయన ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరారు. అం తరం ఆలయ కమిటీ సభ్యులు కోటిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# రేణికుంటలో బీజేపీ ఆధ్వర్యంలో సైకిల్‌ల పంపిణి

**కరీంనగర్, నవంబర్ 10(నినాదం):** మోదీ గిఫ్ట్ పేరిట జాతీయ బీజేపీ నాయకులు,కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ 10 వ తరగతి విద్యార్థులు,విద్యార్థులకు ఉచితంగా ఇస్తున్నటువంటి సైకిల్ లను సోమవారం బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది పంపిణి చేశారు.రవాణా సౌకర్యాలు లేక పాఠశాలకు రానటువంటి విద్యార్థులకు సహాయం చేసే ఉద్దేశ్యంలో భాగంగా బండి సంజయ్ సైకిల్ లను ఉచితంగా ఇస్తున్నట్లు బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి పేర్కొన్నారు.సైకిల్ లే కాకుండా పరీక్ష రుసుం కూడా కేంద్ర మంత్రే చెల్లిస్తున్నాడని తెలిపారు. 10 వ తరగతి లో అత్యధిక మార్కులు సంపాదించి కేంద్ర మంత్రికి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలని సూచించారు.ఉచితంగా సైకిల్ లు అందించిన కేంద్ర మంత్రికి విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,బీజేపీ మండల ఉపాధ్యక్షులు తమ్మనివేణి రాజు యాదవ్, జిల్లా ఓబీసీ ఈసి సభ్యులు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కానుగంటి మధుకర్ రెడ్డి,మండల నాయకులు జంగ సునీల్ రెడ్డి, కాల్వ శ్రీనివాస్, తమ్మనివేణి మహేష్,వర్ణ దేవేందర్ రెడ్డి,మారం శివ, రేగూరి సుగుణాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, కమిటీ చైర్మన్ గోనెల కవిత, పాఠశాల సిబ్బంది, విధార్థుల తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

